# బయో కరెన్సీగా పిలిచే జీవ రసాయన పదార్థం?

1. సముద్రగర్భంలోని డాల్ఫిన్‌లు వాటి మధ్య సమాచార మార్పిడికి ఏ తరంగాలు ఉపయోగిస్తాయి?
 ఎ) సోనిక్ బి) సూపర్ సోనిక్ సి) ఇన్‌ఫ్రాసోనిక్ డి) ఆల్ట్రాసోనిక్

2. భారతదేశంలో సహజంగా సింహాలున్న ప్రాంతం?
 ఎ) శ్రీశైలం టైగర్ రిజర్వ్
 బి) గిర్ జాతీయ ఉద్యానవనం
 సి) మదుమలై అటవీ ప్రాంతం
 డి) కజిరంగా జాతీయ ఉద్యానవనం

3. చేపల ద్వారా ఎక్కువగా లభ్యమయ్యే విటమిన్‌లు?
 ఎ) సి, $బి_1$ బి) ఎ, సి సి) ఎ, డి డి) సి, డి

4. ఏ మూలకం లోపం వల్ల మానవుడిలో బుద్ధి మాంద్యత ఏర్పడి అభ్యసన శక్తి తగ్గిపోతుంది?
 ఎ) ఐరన్ బి) కాల్షియం సి) కాపర్ డి) అయోడిన్

5. ఇటీవల రాష్ట్రంలో జరిపిన సర్వే ప్రకారం బడి పిల్లల్లో ఏ విటమిన్ లోపం ఉన్నట్టు తేలింది?
 ఎ) సి బి) $బి_1$ సి) ఎ డి) $బి_6$

6. వేటి గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని ఇక్తియాలజీ అంటారు?
 ఎ) కీటకాలు బి) చేపలు
 సి) పాములు డి) వాతావరణం

7. కాలుష్య కారకాలు, విష పదార్థాల గురించి చదివే శాస్త్రం?
 ఎ) టాక్సానమీ బి) టాక్సికాలజీ
 సి) ఎకాలజీ డి) ఫార్మకాలజీ

8. మానవుడి శరీరంలో కొలెస్టెరాల్‌ను తయారు చేసే అవయవం?
 ఎ) జీర్ణాశయం బి) కాలేయం
 సి) క్లోమం డి) ఎముక మజ్జ

9. గాయమైన ప్రదేశంలో రక్తం గడ్డకట్టడానికి తోడ్పడే మూలకం?
 ఎ) పొటాషియం బి) కాల్షియం సి) ఫాస్ఫరస్ డి) ఐరన్

10. శాకాహారంలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. పీచు పదార్థం అంటే?
 ఎ) గ్లైకోజన్ బి) సెల్యులోస్ సి) గ్లూకోస్ డి) ఫ్రక్టోస్

11. వీటిలో ఆవశ్యక పోషకాలు?
 ఎ) ప్రొటీన్‌లు బి) పిండి పదార్థాలు సి) విటమిన్‌లు డి) కొవ్వులు

12. గాలి గదులున్న స్పాంజి మాదిరిగా ఎముకలున్న జీవులు?
ఎ) చేపలు బి) ఉభయ చరాలు సి) సరీసృపాలు డి) పక్షులు

13. నేషనల్ బొటానికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఎక్కడుంది?
ఎ) న్యూఢిల్లీ బి) హైదరాబాద్ సి) లక్నో డి) గోవా

14. కాలేయాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే అఫ్లోటాక్సిన్ పదార్థం వేటి నుంచి ఉత్పత్తి అవుతుంది?
ఎ) శిలీంద్రాలు బి) బ్యాక్టీరియా సి) వైరస్ డి) శైవలాలు

15. కరకుల్ అనేది ఏ జంతువుల్లో ఒక రకం?
ఎ) కోడి బి) ఆవు సి) గేదె డి) గొర్రె

16. స్నేక్ పార్క్ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) గిండి సి) డెహ్రాడూన్ డి) లక్నో

17. మానవ శరీరానికి అధికంగా అవసరమయ్యే ఖనిజ మూలకం?
ఎ) కాల్షియం బి) ఫ్లోరిన్ సి) ఐరన్ డి) అయోడిన్

18. దంతక్షయం ఏర్పడకుండా కాపాడే మూలకం?
ఎ) కాల్షియం బి) ఫ్లోరిన్ సి) ఐరన్ డి) సల్ఫర్

19. ఆహార పదార్థాలను వండేటప్పుడు తక్కువ వేడికే నాశనమయ్యే విటమిన్?
ఎ) ఎ బి) సి సి) డి డి) ఇ

20. ఏ విటమిన్ శరీరంలో ఎక్కువైతే మూత్రం ద్వారా బయటకు వెళ్తుంది?
ఎ) సి బి) డి సి) ఎ డి) ఈ

21. వీటిలో ఎండమిక్ వ్యాధి?
ఎ) కండ్లకలక బి) ప్లేగు
సి) డయేరియా డి) బోదకాలు

22. అసోం రాష్ట్రానికే పరిమితమైన ప్రత్యేక సిల్క్ మొక్క?
ఎ) మల్బరీ బి) ఈరీ
సి) టసార్ డి) మూగా

23. వీటిలో కీటకం?
ఎ) మూన్ జెల్లి బి) జెల్లిఫిష్
సి) సిల్వర్ ఫిష్ డి) హగ్ ఫిష్

24. వీటిలో సమీప సంబంధం ఉన్న జీవులు?
ఎ) స్టార్‌ఫిష్, హగ్‌ఫిష్, జెల్లిఫిష్
బి) జెల్లిఫిష్, డాల్ఫిన్, పెంగ్విన్
సి) పెంగ్విన్, స్టార్‌ఫిష్, జెల్లిఫిష్

డి) డాల్ఫిన్, తిమింగలం, కుక్క

25. ఎక్కువ శక్తినిచ్చే పదార్థం?

ఎ) గ్లూకోస్ బి) ప్రొటీన్

సి) కొవ్వులు డి) విటమిన్‌లు

26. తేనెలో ఎక్కువగా ఉండే చక్కర?

ఎ) గ్లూకోస్ బి) గలాక్టోస్

సి) ఫ్రక్టోస్ డి) రైబోస్

27. మొలకెత్తుతున్న విత్తనాల్లోని చక్కర?

ఎ) మాల్టోస్ బి) గ్లూకోస్

సి) గలాక్టోస్ డి) రైబోస్

28. వేటి పెంపకాన్ని పోమి కల్చర్ అంటారు?

ఎ) పండ్లమొక్కలు బి) పొగాకు

సి) చేపలు డి) రొయ్యలు

29. ఏ రసాయన ప్రక్రియ ద్వారా జీవుల్లో శక్తి ఉత్పత్తి అవుతుంది?

ఎ) హైడ్రోజినైజేషన్ బి) హైడ్రాలసిస్

సి) ఆక్సిడేషన్ డి) పైవేవీ కావు

30. హైడ్రోజినైషన్ ప్రక్రియ ఏ పదార్థాల ఉత్పత్తికి తోడ్పడుతుంది?

ఎ) ఆల్కహాల్ బి) ప్లైవుడ్

సి) డాల్డా డి) ఐస్‌క్రీం

31. శరీరంలోని ప్రధాన అవయవాల చుట్టూ, చర్మం కింద ఉండే ప్రత్యేక కణజాలమైన అడి పోస్ కణజాలంలో ఏ పదార్థాలు నిల్వ ఉంటాయి?

ఎ) పిండి పదార్థాలు బి) కొవ్వులు

సి) ప్రొటీన్‌లు డి) విటమిన్‌లు

32. దేని తయారీని బ్రూయింగ్ అంటారు?

ఎ) కాపీ పౌడర్ బి) టీ పౌడర్

సి) ఆల్కహాల్ డి) ఐస్‌క్రీం

33. ఏ వ్యాధుల చికిత్సలో డిజిటాలిన్ అనే మందు ఉపయోగిస్తారు?

ఎ) మూత్రపిండాలు

బి) హృదయ సంబంధ

సి) కాలేయ

డి) చర్మ

**34. పెరుగులో ఉండే ఆమ్లం?**

ఎ) హైడ్రోక్లోరిక్ బి) ఎసిటిక్

సి) లాక్టిక్ డి) పైవేవీకావు

**35. ఆహార పదార్థాల తయారీలో ఉపయోగించే వే ప్రొటీన్ (Whey Protein) వేటి నుంచి సేకరిస్తారు?**

ఎ) గోధుమలు బి) సోయాచిక్కుడు

సి) పాలు డి) గుడ్లు

**36. పసుపు పచ్చని పండ్లలో లభ్యమయ్యే విటమిన్?**

ఎ) రైబోఫ్లావిన్ బి) సి సి) ఎ డి) బి

**37. యాంటి స్టెరిలిటీ విటమిన్ అని దేన్ని అంటారు?**

ఎ) ఎ బి) సి సి) డి డి) ఇ

**38. ఏ విటమిన్‌ను బయాటిన్ అంటారు?**

ఎ) బి$_6$ బి) బి$_7$ సి) బి$_9$ డి) బి$_{12}$

**39. ఆకుపచ్చని మొక్కలు కాంతిని శోషించుకొని శక్తిని ఉత్పత్తి చేసుకునే ప్రక్రియ?**

ఎ) శ్వాసక్రియ బి) విసర్జన

సి) కిరణ జన్య సంయోగక్రియ

డి) పైవేవీ కావు

**40. జీవుల్లో శక్తి ప్రధానంగా ఏ రూపంలో ఉత్పత్తి అవుతుంది?**

ఎ) డీఎన్ఏ బి) ఆర్ఎన్ఏ

సి) గ్లూకోస్ డి) ఏటీపీ

**41. బయో కరెన్సీగా పిలిచే జీవ రసాయన పదార్థం?**

ఎ) డీఎన్ఏ బి) ఏటీపీ

సి) ఎన్ఏడీ డి) ఎఫ్ఏడీ

**42. ఏ విటమిన్ లోపం వల్ల కంటిపై వెండి రంగు తో మెరిసే మచ్చలు కనిపిస్తాయి?**

ఎ) బి$_1$ బి) ఇ సి) డి డి) ఎ

**43. యాంటీ ఇన్‌ఫెక్టివ్ విటమిన్ అంటే?**

ఎ) సి బి) ఇ సి) డి డి) ఎ

**44. దంతాలపై ఉండే గట్టి పదార్థం ఎనామిల్/ పింగాణి పొర ఆరోగ్యంగా ఏర్పడటానికి తోడ్పడే మూలకం?**

ఎ) కాల్షియం  బి) ఐరన్  సి) కోబాల్ట్  డి) ఫ్లోరిన్

**45. ప్రసవం జరగడానికి ముందు తల్లికి ఇచ్చే విటమిన్?**

ఎ) ఎ  బి) డి  సి) ఇ  డి) కె

**46. గాయాలు తొందరగా మానడానికి తోడ్పడే విటమిన్**

ఎ) ఎ  బి) బి$_2$  సి) సి  డి) డి

**47. జతపరచండి**

అ. అయోడిన్  1. ఎముకలు

ఆ. కాల్షియం  2. థైరాయిడ్ గ్రంథి

ఇ. ఐరన్  3. ఎర్రరక్త కణాలు

ఈ. ఫ్లోరిన్  4. ఎనామిల్

ఎ) అ–1, ఆ–2, ఇ–3, ఈ–4

బి) అ–2, ఆ–1, ఇ–3, ఈ–4

సి) అ–1, ఆ–2, ఇ–4, ఈ–3

డి) అ–2, ఆ–1, ఇ–4, ఈ–3

**48. డిమెన్షియా అనే వ్యాధి ఏ అవయవానికి సంబంధించింది?**

ఎ) కాలేయం  బి) కండరాలు  సి) ఎముకలు  డి) మెదడు

**49. యాంటీ న్యూరైటిక్ విటమిన్ అంటే?**

ఎ) ఎ  బి) బి$_1$  సి) ఇ  డి) డి

SAKSHI

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1 డి | 2 బి | 3 సి | 4 డి | 5 సి |
| 6 బి | 7 బి | 8 బి | 9 బి | 10 బి |
| 11 సి | 12 డి | 13 సి | 14 ఎ | 15 డి |
| 16 బి | 17 ఎ | 18 బి | 19 బి | 20 ఎ |
| 21 డి | 22 డి | 23 సి | 24 డి | 25 సి |
| 26 సి | 27 ఎ | 28 ఎ | 29 సి | 30 సి |
| 31 బి | 32 సి | 33 బి | 34 సి | 35 సి |
| 36 సి | 37 డి | 38 బి | 39 సి | 40 డి |
| 41 బి | 42 డి | 43 డి | 44 డి | 45 డి |
| 46 సి | 47 బి | 48 డి | 49 బి | |